www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
12.07.2024
సంపుటి:2 సంచిక:66

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## రాష్ట్రానికి రూ. 500 కోట్ల పెట్టుబడి

- 700 ఉద్యోగాలు వచ్చే అవకాశం
- ఇన్వెస్ట్ మెంట్ కు మైక్రోలింగ్ నెట్ వర్క్స్ అంగీకారం
- ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ

..మిగతా 2 లో



# రాష్ట్ర ఆదాయం పెంచాలి

## అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

- పన్నుల ఎగవేత లేకుండా కఠినంగా వ్యవరించాలి
- జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఉపేక్షించొద్దు
- గతం కంటే ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి
- అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలి
- ప్రతి శుక్రవారం భట్టి సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌ఎడ్డి అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజు వేసుకోవాలని సూచించారు. ఆదాయం తెచ్చి పెట్టే వనరులపై, పన్నుల వసూళ్లపై అధికారులు నిక్కచ్చిగా ఉండాలని సూచించారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునరవ్యవస్థీకరించుకోవాలని, ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎస్ శాంతికుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని సీఎం పేర్కొన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే మంత్లీ టార్గెట్‌ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఇకపై ప్రతినెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తానే స్వయంగా సమీక్షిస్తానని చెప్పారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం

..మిగతా 2 లో



# 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టబోతున్న ప్రభుత్వం
- రైతు భరోసాపై చర్చ
- జాబ్ కాలెండర్ ప్రకటించే చాన్స్?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్‌తో పాటు ప్రభుత్వ విప్‌లు రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్‌తో పాటు పలువురు హాజరయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఆర్థికాంశాల గురించి మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం సమీక్షించారు. ఉదయం 11 గంటలకు సమీక్ష

..మిగతా 2 లో





# పోలీసుల పేర్లు డైరీలో రాసుకుంటున్నాం

- ఎవర్నీ వదిలిపెట్టబోం
- ప్రశ్నిస్తే కేసులు పెడతారా?
- ప్రజలపై దాడులు చేయడమే ప్రజాపాలనా?
- జాబ్ క్యాలెండర్ ఎక్కడికి పోయింది?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**విద్యార్థులను అధికారం కోసం వాడుకున్న రాహుల్ గాంధీ సన్నాసా.. లేక రేవంత్ రెడ్డి సన్నాసా చెప్పాలి. విద్యార్థులను, నిరుద్యోగులను అవమానపరిచేలా మాట్లాడిన రేవంత్ వారికి క్షమాపణ చెప్పాలి'' అని కేటీఆర్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన నిప్పులు చెరిగారు. మెగా డీఎస్సీ అని చెప్పి కేవలం 6 వేల అదనపు పోస్టులతో విద్యార్థులను, నిరుద్యోగులను దగా చేస్తున్నారని విమర్శించారు. నేడు విద్యార్థులపై దాడులు చేస్తున్న పోలీసుల పేర్లు డైయిరీలో నమోదు చేస్తున్నారని.. అధికారంలోకి వచ్చినాక వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ప్రజలపై దాడులు చేయడమే ప్రజాపాలనా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ''సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కూడా భరించలేని నిరంకుశ మనస్తత్వం రేవంత్ రెడ్డికి ఉంది. తమ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపైన పోలీసు దాడులు చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడు. రాహుల్ గాంధీతో సహా నిరుద్యోగులను ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ వాడుకుంది. జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి దినపత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు కూడా ఇచ్చారు.



## నేడు హస్తం గూటికి ప్రకాశ్ గౌడ్

- పనిచేయని బుజ్జగింపులు
- ఎనిమిదికి చేరున్న ఫిరాయింపు ఎమ్మెల్యేల సంఖ్య

..మిగతా 2 లో



# విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

- త్వరలోనే అధికారిక ప్రకటన
- స్టీల్ ప్లాంట్ దేశ ఆర్థికాభివృద్ధికి సహాయపడుతుంది
- ఆర్ఐఎన్ఎల్‌ను గాడిన పెట్టడానికి అవసరమైన చర్యలు
- కేంద్రమంత్రి కుమారస్వామి

**విశాలభారతి, ఆంధ్రప్రదేశ్:**
విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచనే లేదని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి స్పష్టంచేశారు. ప్రధాని మోదీ అనుమతి తీసుకున్నాక దీనిపై అధికారిక ప్రకటన చేస్తామన్నారు. ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. అందుకోసమే స్టీల్ ప్లాంట్‌ను


..మిగతా 2 లో

# రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు బ్రేక్

- ఢిల్లీ వర్షా ల ఎఫెక్ట్
- యూఐడీఏఐ ఈకేవైసీ అనుసంధాంలో ఇబ్బందులు
- స్పష్టంచేసిన అధికారులు




విశాలభారతి, స్టేట్ బ్యూరో :
రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు బ్రేక్ పడింది. పలు సాంకేతిక కారణాల వల్ల గురువారం మధ్యాహ్నం నుంచి తాత్కాలికంగా నిలిచిపోయినట్లు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ఆధార్ లింక్ కాకపోవడంతో టెక్నికల్ గా ఇబ్బందులు తలెత్తినట్లు స్పష్టంచేశారు. యూఐడీఏఐలో ఈకేవైసీ వెరిఫికేషన్‌కు సంబంధించి టెక్నికల్ గా ఇబ్బందులు తలెత్తడంతో ఈ ప్రక్రియకు ఇబ్బందులు ఎదురైనట్లు అధికారులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సాంకేతిక నిపుణుల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారు సాంకేతిక సమస్య కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడంపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్ స్పందించారు. ఢిల్లీలో కురుస్తున్న వర్షాల కారణంగా యూఐడీఏఐలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు ఆయన స్పష్టంచేశారు. ప్రతిరోజు దాదాపు 7వేల వరకు రిజిస్ట్రేషన్లు జరిగేవని, ఆధార్ సర్వర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ఆశించిన మేర జరగలేదని తెలిపారు. గురువారం అర్ధరాత్రికి సమస్య పరిష్కారమవుతుందని భావిస్తున్నట్లు బుద్ధ ప్రకాశ్ వెల్లడించారు. పెండింగ్ రిజిస్ట్రేషన్లను శుక్రవారానికి రీషెడ్యూల్ చేశామని, ఎవరూ ఆందోళన చెందవద్దని స్పష్టంచేశారు. సమస్య పరిష్కారమైతే పెండింగ్ పడిన రిజిస్ట్రేషన్లను వెంటనే పూర్తి చేస్తామని, రద్దీగా ఉన్న కార్యాలయాల్లో శుక్రవారం రావాల్సిందిగా ఇప్పటికే తెలియజేసినట్టు బుద్ధ ప్రకాశ్ సూచించారు.



## ప్రణీత్ హనుమంతుపై పోక్సో కేసు

- మరో నాలుగు సెక్షన్ల కింద కూడా..
- తండ్రీకూతుర్ల బంధంపై వికృత పోస్ట్
- ప్రణీత్ ముగ్గురు స్నేహితులపై కూడా..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
సోషల్ మీడియా కీచకుడు, యూట్యూబర్ ప్రణీత్ హనుమంతును నిన్న పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

..మిగతా 2 లో

# అనారోగ్యంతోనే రాలేకపోతున్నా

- నన్ను బద్నాం చేయకండి
- జూన్ 26నే ఇండియాకు రావాల్సి ఉంది
- కానీ ఆరోగ్యం బాగాలేకే రాలేదు
- నేను ఏ ఇల్లీగల్ పనులూ చేయలేదు
- ఎస్ఐబీ మాజీ ఛీఫ్ ప్రభాకర్ రావు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయంలో అనధికారికంగా స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు ప్రతిపక్ష పార్టీల నేతలు, పలువురు వ్యాపారులు, కీలక వ్యక్తులఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులు, మాజీ అధికారులు అరెస్ట్ అయి చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎస్ఐబీ మాజీ ఛీఫ్ ప్రభాకర్ రావు ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ఆయన దేశం వదిలి అమెరికాకు వెళ్లిపోయారు. కేసులో ఆయనే ప్రధాన నిందితుడిగా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అమెరికా నుంచి పోలీసులకు రాసిన లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూన్ 23న ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్ పోలీసులకు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదని లేఖలో వెల్లడించారు. జూన్ 26న తాను ఇండియాకు తిరిగి రావాల్సి ఉందని.. ఆరోగ్యం బాగోలేక యూఎస్‌లోనే ఉండిపోవాల్సి వచ్చిందన్నారు. తాను క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాని.. అమెరికా డాక్టర్ల సూచనతో అక్కడే చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు.'జూన్ 26న ఇండియాకు రావాల్సి ఉంది. కానీ నా ఆరోగ్యం బాగా లేకపోవడంతో అమెరికాలో ఉండిపోవాల్సి వచ్చింది. క్యాన్సర్‌తో పాటు గుండె సంబంధమైన వ్యాధులతో బాధపడుతున్నాను. అమెరికా వైద్యులు ఇచ్చిన సూచన మేరకు అక్కడే ఉండి వైద్యం చేయించుకుంటున్నాను. ఈ కేసుకు నాకు ఎలాంటి సంబంధం లేదు. పూర్తి అసత్యమైన ఆరోపణలు నాపై చేస్తున్నారు. నేను ఎక్కడ కూడా ఇల్లీగల్ పనులు చేయలేదు. పోలీసులకు ఈ దర్యాప్తులో సహకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. నేను ఇండియాకు వచ్చేవరకు టెలికాన్ఫరెన్స్ లేదా మెయిల్ ద్వారా పూర్తి సమాచారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాను. నేను క్రమశిక్షణ గల ఒక పోలీసు అధికారిని.. విచారణను ఎదుర్కొంటాను ఎక్కడికీ తప్పించుకొని పారిపోయే పరిస్థితి లేదు. నా ఆరోగ్యం కుదుటపడిన తర్వాత నేనే ఇండియాకు వస్తాను. గతంలో కూడా పలుమార్లు ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని

..మిగతా 2 లో



## స్వామి వారిని దర్శించుకున్న రాచకొండ నూతన సీపీ

**ఆలేరు, విశాలభారతి:** తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు రాచకొండ నూతన సిపి సుధీర్ బాబు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, వేద ఆశీర్వచన మండపం వద్ద వేద ఆశీర్వచనం చేశారు ఆలయ అర్చకులు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఆలయ అధికారులు. స్వామి వారి దర్శనం లో సీపీ సుదీర్ బాబుతో పాటుగా యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, యాదగిరిగుట్ట టౌన్ సీఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతి శ్రీనివాస్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు

- జిట్టా సునీల్ యాదవ్

**కూకట్ పల్లి, విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతి శ్రీకాంత్ గౌడ్ ని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిట్టా సునీల్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైతుందన్నారు. అర్హులైన బడుగువర్గాల ప్రజాలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని జిట్టా సునీల్ యాదవ్ ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**విశాలభారతి,కూకట్ పల్లి:**జి.ఎచ్.ఎం.సి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని కోరారు. భావితరాలకు మనమిచ్చే ఆస్తి స్వచ్ఛమైన పర్యావరణమే అని అన్నారు. వనమహోత్సవంలో నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యతను అధికారులు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, భాస్కర్ రెడ్డి, నాగేష గౌడ్, పోశెట్టిగౌడ్, కాజామియా, రాజుగౌడ్, ఉమేష్, రాజ్యలక్ష్మి, మధులత, అరుణ, పుట్టం దేవి, సౌందర్య, లక్ష్మి, సరిత ,జి.ఎచ్.ఎం.సి అధికారులు యు బి డి సూపర్వైజర్ నాగ రాణి, మల్లేష్, సుధాకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాథ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:**కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ నవజీవన్ నగర్ లో జగన్నాథ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజున గురువారం బలరాముడు, సుభద్ర, జగన్నాథుడికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ, స్వామివారి ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలం ఇప్పించాల్సిందిగా రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రమేష్ అధికారులతో మాట్లాడి స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్పారెడ్డి,లక్ష్మణ్, శ్రీకాంత్ పటేల్, నరేందర్ ముదిరాజ్ ,రాజ్ ,అనిల్ రామ్మోహన్రావు ,అస్లాం తదితరులు పాల్గొన్నారు.



## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సిఐ

- హబీబ్ బుల్లాఖాన్

**శంకర్‌పల్లి,విశాలభారతి :** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శంకర్‌పల్లి సిఐ హబీబుల్లాఖాన్, ఎస్సైలు సంతోష్ రెడ్డి, సత్యనారాయణ లు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మరకత లింగాన్ని దర్శించుకోవడం ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి సీఐ, ఎస్ఐలకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది దేవకుమార్, భార్గవి, అంజయ్య, మురళీధర్, గోపాల్, జ్యోతి, సోనీ, ధర్మారెడ్డి, కావ్య, సాయి కుమార్, వైస్ చైర్మన్ శేఖర్, కార్యదర్శి జనార్ధన్, భజన మండలి చైర్మన్ సదానందం గౌడ్, గౌరవ అధ్యక్షులు దర్శన్ గౌడ్, ఆలయ కమిటీ, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆదాయం పెంచాలి



మొదటి పేజీ తరువాయి

ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని చెప్పారు. ప్రధానంగా రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించొద్దన్నారు. పెట్రోల్, డీజిల్‌పై వాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను సూచించారు. ఎన్నికల సమయంలో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశం ఉందని చర్చ జరిగింది. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని సీఎం అభిప్రాయపడ్డారు.



## రాష్ట్రానికి రూ. 500 కోట్ల పెట్టుబడి

- 700 ఉద్యోగాలు వచ్చే అవకాశం
- ఇన్వెస్ట్ మెంట్ కు మైక్రోలింగ్ నెట్ వర్క్స్ అంగీకారం
- ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
అమెరికా టెలి కమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్స్ రూ.500 కోట్ల పెట్టుబడితో తెలంగాణాలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ కు చెందిన పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రల క్లస్టర్ ను ప్రారంభిస్తుందని తెలిపారు. గురువారం (జూలై 11) నాడు మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులు, భారతీయ భాగస్వామి 'పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీరంగారావు మంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. రానున్న మూడేళ్లలో 700 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయని అన్నారు. అనంతరం తెలంగాణాలో పెట్టుబడులకు అంగీకరించిందని శ్రీధర్ బాబు తెలిపారు. డేటా ట్రాన్స్ మిషన్, నెట్ వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ గ్లోబల్ లీడర్ గా ఉంది. ఇప్పుడా కంపెనీ పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణాలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరత లేదని వెల్లడించారు. సమావేశంలో పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ శ్రీరంగారావు, డైరెక్టర్ నమ్యుత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డా. డెనిస్ మొటావా, సియాన్ ఫిలిప్స్, జో జోగ్బి, అశోక్ పెర్సోత్తమ్ తదితరులు పాల్గొన్నారు

## 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కానీ ఎన్ని రోజులు జరుగుతాయనే విషయంపై స్పష్టత రాలేదు. ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అలాగే.. ముఖ్యమైన రైతు భరోసా పథకంపైనా కీలకమైన చర్చ జరిగే అవకాశం ఉన్నది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత విధివిధానాలపై నిర్ణయానికి వస్తామని ఇది వరకే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అలాగే, జాబ్ క్యాలెండర్‌ను కూడా



రాష్ట్ర ప్రభుత్వం సమావేశాల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి

నేరుగా సందర్శించి, అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. కార్మికుల సమస్యలపైనా చర్చించామని కుమారస్వామి తెలిపారు.విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి ఈ విధంగా సమాధానం ఇచ్చారు. "స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తారని ఎవరు చెప్పారు? ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు. అందుకే నేను ఇక్కడికి వచ్చాను. ఈ విషయం చెప్పడానికి ముందు ప్రధాని అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఆర్ఐఎన్ఎల్‌కు సంబంధించిన విషయాలన్నీ ప్రధానికి నివేదించి ఆయన్ను ఒప్పించాలి. ఇప్పటికే ఈ విషయాలన్నింటిపై అధికారులతో చర్చించి ఓ నోట్ తయారు చేస్తున్నాం. ఆర్ఐఎన్ఎల్‌ను తిరిగి గాడిన పెట్టడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఆ దిశగా సమాలోచనలు చేస్తున్నాం" అని కేంద్రమంత్రి కుమారస్వామి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ దేశ ఆర్థికాభివృద్ధికి సహాయపడుతుందని అర్థమైందని కేంద్రమంత్రి కుమారస్వామి అన్నారు. ఈ ప్లాంట్‌పై అనేకమంది ఆధారపడి ఉన్నారని తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో పనిచేసే కార్మికులు, దీని అవసరాలపై ఉన్న ప్రాధాన్యతను తాను గుర్తించానని కుమారస్వామి అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాంట్ మూతపడుతుందని ఎవరూ ఆందోళన చెందవద్దన్న కేంద్ర మంత్రి, ప్రధాని అశీస్సులతో ప్లాంట్ వందశాతం సామర్థ్యంతో ఉత్పత్తి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు విజిటర్స్ బుక్‌లో తన అభిప్రాయాన్ని కేంద్రమంత్రి కుమారస్వామి తెలియజేశారు.

అక్కడ సందర్శకుల పుస్తకంలో తన అభిప్రాయం రాస్తూ ప్లాంట్ ప్రాధాన్యతను తాము గుర్తించిన అంశాన్ని అందులో పొందుపరిచారు. ప్రధానమంత్రి సహకారంతో ఈ ఉక్కు కర్మాగారాన్ని పూర్తిస్థాయిలో దేశ ప్రయోజనం కోసం తీర్చిదిద్దే విధంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఉక్కు ప్లాంట్ సీఎండీ అతుల్ బట్ సహా వివిధ విభాగాధిపతులతో ఆయన స్టీల్ ప్లాంట్ పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు.అంతకుముందు విశాఖలో కేంద్ర పరిశ్రమలు, ఉక్కు శాఖమంత్రి హెచ్.డి. కుమారస్వామి పర్యటించారు. కుమారస్వామితో పాటు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, తదితరులు కలిసి ఆయన ప్లాంట్లోని వివిధ విభాగాలను సందర్శించారు. స్టీల్‌ప్లాంట్ లోని వివిధ విభాగాలను మంత్రులకు ఉన్నతాధికారులు వివరించారు. అదే విధంగా ప్లాంట్లో నిర్వాసితులు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు.

## అనారోగ్యంతోనే రాలేకపోతున్నా

మొదటి పేజీ తరువాయి



వాట్సాప్ కాల్ ద్వారా చెప్పాను. నా దృష్టికి వచ్చిన సమాచారాన్ని మొత్తం కూడా విచారణ అధికారికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను.' అని ప్రభాకర్ రావు లేఖలో పేర్కొన్నారు. ఇక ఈ కేసుపై తెలంగాణ హై కోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో మీడియా సంయమనం పాటించాలని సూచించింది. బాధితుల వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయొద్దని స్పష్టం చేసింది. అనంతరం విచారణను వాయిదా వేసింది.

## నేడు హస్తం గూటికి ప్రకాశ్ గౌడ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
బీఆర్ఎస్ పార్టీ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలస జోరు కొనసాగుతుంది. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ చేరనున్నారు. ఆయనతోపాటు ఇద్దరు మున్సిపల్ చైర్మన్లు సైతం పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు. అయితే ఈ ఏడాది ఏప్రిల్‌లో సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రకాశ్ గౌడ్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ వార్తలు వైరల్ కావడంతో.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం రంగంలోకి దిగింది. ఆ క్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకున్నట్లు చర్చ సైతం సాగింది.దీంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్.. కాంగ్రెస్ పార్టీలో చేరికను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన అనుచరగణంలో ఓ చర్చ సాగింది. అదీకాక.. సీఎం రేవంత్ రెడ్డికి ప్రకాశ్ గౌడ్ మిత్రుడు అనే సంగతి అందరికీ తెలిసిందే. గతంలో వీరిద్దరూ తెలుగుదేశం పార్టీలో కలిసి పని చేశారు. 2009, 2014లో టీడీపీ ఎమ్మెల్యేగా ప్రకాశ్ గౌడ్ గెలుపొందారు. అయితే 2014 ఎన్నికలనంతరం ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా ఆ పార్టీ వీడి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందిస్తున్నారు. అందులో భాగంగా ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ సైతం మూడు రంగుల కండువా కప్పుకున్నారు. అలాగే గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరోవైపు ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా పార్టీ వీడుతుడండంపై కారు పార్టీ అగ్రనాయకత్వం మండిపడుతుంది. ఆ క్రమంలో ఫిరాయింపులకు పాల్పడుతున్న వారిపై గులాబీ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిందే.. తాము చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మంత్రులు స్పష్టం చేస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో పార్టీని విలీనం చేశామంటూ ఆయన సన్నాయి నొక్కులు నొక్కడం గమనార్హం.

## ప్రణీత్ హనుమంతుపై పోక్సో కేసు



తండ్రికూతుళ్ల వీడియోపై అసభ్యకర కామెంట్స్ చేసినందుకుగానూ అతడిపై కేసు నమోదు అయ్యింది. ఈ నేపథ్యంలో ప్రణీత్‌ను నిన్న (జూలై 10) తెలంగాణ పోలీసులు బెంగుళూరులో అరెస్ట్ చేశారు. పీటీ వారెంట్ కింద హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అతడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. అతడిని విచారించిన అనరంతం కాసేపటి క్రితం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. అతడిపై పోక్సో చట్టంతో పాటు నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రణీత్‌తో పాటు మరో ముగ్గురు డల్లాస్ నాగేశ్వరరావు, బుర్రా యువరాజ్, సాయిలపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. యూట్యూబర్‌గా వీడియోలు చేస్తూ కాంట్రవర్సల్ కామెంట్స్ చేస్తున్న ప్రణీత్ హనుమంతుపై నెటిజన్లు, సినీ సెలబ్రిటీలు ఒక్కసారిగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం తండ్రికూతుళ్ల అనుబంధాన్ని తీవ్ర స్థాయిలో అతడు అపహాస్యం చేశాడు. ఓ వీడియో అప్పుడే ఇంటికి వచ్చిన తండ్రి దగ్గరికి ఓ రెండేళ్ల కూతురు పరుగెత్తుకుంటు వస్తుంది. అప్పుడు అతడు తన బెల్ట్ తీస్తూ సీరియస్‌గా కనిపిస్తాడు. ఆ తర్వాత ఆ బెల్ట్‌ని ఊయలగా చేసి కూతురికి ఊపుతాడు. ఇదే వీడియో ప్రణీత్‌తో పాటు మరో ముగ్గురు యూట్యూబ్ అసభ్యకరంగా చర్చ చేసి తండ్రీ కూతుళ్ల బంధంపై విషం చిమ్మారు. ఆ చిన్నారి తండ్రీతో ఆడుకుంటున్న వీడియోను తన స్నేహితులతో కలిసి వికృతమైన లైంగిక కోణంలో వక్రదృష్టితో చూపించి సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా వ్యవహరించారు.

అతడి వికృత చేష్టలపై మొదట మెగా హీరో సాయి దుర్గా తేజ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అంతేకాదు ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ ప్రణీత్ హనుమంతుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలను ట్యాగ్ చేశాడు. ఇక సాయి దుర్గా తేజ్ ట్వీట్‌పై స్పందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై అతడిపై చర్యలకు ఆదేశించారు. దీంతో యూట్యూబర్ ప్రణీత్ కేసు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు సీరియస్ తీసుకున్నారు. అతడి కోసం గాలించగా.. నిన్న బెంగళూరులో పట్టుబడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకుని కాన్సిట్‌పై హైదరాబాద్‌కు తీసుకువచ్చి అతడిపై పోక్సో చట్టంతో పాటు నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారించారు. విచారణ అనంతరం తాజాగా నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ప్రణీత్ పాటు ఈ వీడియోలో నీచంగా మాట్లాడిన అతడి ముగ్గురు స్నేహితులపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

**ప్రణీత్ కఠిన శిక్ష విధించాలి డిమాండ్స్**
ప్రణీత్ హనుమంతును కఠినంగా శిక్షించాలంటూ సెలబ్రిటీలతో పాటు నెటిజన్లు సైతం డిమాండ్ చేస్తున్నారు. డార్క్ హ్యూమర్ కావచ్చు, మరొకటి కావచ్చు భవిష్యత్తులో యూట్యూబర్ లేదా మరొక వ్యక్తి ఎవరైనా ఇలాంటి కామెంట్స్, వీడియోలు చేయకుండ ఉండాలంటే ప్రణీత్‌పై కఠిన శిక్ష విధించాలంటున్నారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి వచ్చిన ప్రణీత్ ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడి సభ్యసమాజం తలదించుకునేలా చేశాడంటూ అతడిపై మండిపడుతున్నారు.



## పదవి విరమణ పొందిన ఉద్యోగికి ఆర్థిక సహాయం

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండల విద్యా వనరుల కేంద్రంలో గత 32 సంవత్సరాలుగా పార్క్ టైం స్వీపర్ గా కాంట్రాక్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వం ఆదేశాల మేరకు 61 సంవత్సరాలు నిండిన సందర్భంలో పదవి విరమణ పొందిన మీరా మొయినుద్దీన్, దశరథ్ లకు మండల విద్యాశాఖ అధికారి పి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ముఖ్యంగా వీరికి ప్రభుత్వం నుండి ఎలాంటి పదవి విరమణ ప్రోత్సాహకాలు ఏమీ లేకపోవడంతో తీవ్ర నిరాశ నిస్పృహాలకు లోనైన సందర్భంలో మండల విద్యాశాఖ అధికారి పి శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు బాసటగా నిలవడం జరిగింది. వీరికి పదవి విరమణ ప్రోత్సాహంగా మండలంలోని అందరూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ వీరి రిటైర్మెంట్ బెనిఫిట్ గా స్వంతంగా 82000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. దీనిపట్ల మండలంలోని ప్రజలు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, నందిపేట్ డొంకేశ్వర్ మండల పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు కిషన్,ప్రసాద్,నరేష్,రామ్ రెడ్డి, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు సాయి గౌడ్, భోజరాం పి ఆర్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాటల్లో గందరగోళం

- జంతుశాల వేలంపాట పొడిగింపు
- రెవెన్యూ అధికారుల అలసత్వానికి ఇది ఓ కారణం
- రెవెన్యూ అధికారులపై మున్సిపల్ వైస్ చైర్మన్ అసహనం



**వనపర్తి , విశాల భారతి ::** మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయ వనరుల్లో జంతువు వదశాల, పశువుల సంత వేలంపాట మున్సిపల్ అధికారులు మొక్కుబడిగా నిర్వర్తిస్తుండడం ప్రజా ప్రతినిధులు, టెండర్ దారులు తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. అధికారులు టెండర్ నిర్వహించాలని గత నెలలో నోటిఫికేషన్ జారీ చేయగా, తై బజార్ , జంతువు వదశాల, పశువుల సంతకు ఆశించినంతగా దరఖాస్తులు రాకపోవడంతో వేలంపాట తేదీలను ఖరారు చేయకుండా పొడిగిస్తూనే వచ్చారు. మూడింటికి వేలం పాట నిర్వహించాలని అనుకున్న మున్సిపల్ అధికారులు జంతువదశాల, పశువుల సంత, తైబజార్ అనుకున్న ప్రతిపాదనలో రెండింటికి మాత్రమే దరఖాస్తులు రావడంతో గురువారం వేలంపాట నిర్వహించారు. పశువుల సంత వేలంపాటలో ఒక లక్ష 66 వేలకు భగవంతుని దక్కించుకోగా, నిర్వహించిన జంతువదశాల వేలం పాటను మున్సిపాలిటీకి రావలసిన ఆదాయం అనుకున్నంత రాకపోగా జంతువు వధశాల వేలంపాటను పొడిగిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ వెల్లడించారు.

**అవగాహన రహితంగా టెండర్ల నిర్వహణ:** మున్సిపాలిటీ రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో లేకుండా పనిచేయడంతోనే మున్సిపాలిటీకి రావలసిన ఆదాయాన్ని భారీగా గండి పడుతుందని ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. వనపర్తి మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులు జీరో తో కొట్టుమిట్టలాడుతున్న అధికారులు మాత్రం అలసత్వం వినడం లేదు. మొక్కుబడిగా వేలం పాటను నిర్వహించడం పట్ల మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు మండిపడ్డారు.

**తైబజారుకు మొగ్గు చూపని టెండర్ దారులు:** మున్సిపాలిటీ రెవెన్యూ వ్యవస్థకు ప్రత్యామ్నాయం ఆదాయ వనరులు ఒకటైన తైబజార్ కాలక్రమేనా డిమాండ్ పెరిగింది. అధికారులు ఆదాయ వనరుల కోసం మెలుకువలుతో తైబజార్ ను నిర్వహణ చేస్తే మున్సిపాలిటీకి ఆదాయం ఘనంగా పెరుగుతుంది. ఈ ఏడది తైబజార్ టెండర్ నిర్వహణకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం విడ్డూరం. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## రాష్ట్ర సహకార సంఘం చైర్మన్‌కు సన్మానం

**ఆర్మూర్, విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మనలా మోహన్ రెడ్డికి గురువారం నందిపేట మండలం కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని తెలంగాణ సహకార యూనియన్ కార్యాలయం ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్, డీసీసీ జనరల్ సెక్రటరీ వై యస్ గంగాధర్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, డీసీసీ డెలిగేట్ దేవిదాస్ గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఏడ్డిగారి నిఖిల్, నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ పిరాజీ నాగరాజు పాల్గొన్నారు



## మంచి మనసు లేని ప్రతి ఒక్కరు అంగవైకల్యులే

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, విశాల భారతి::** మనిషికి అంగవైకల్యం అనేది శాపం కాదని, మంచి మనసు లేని ప్రతి ఒక్క వ్యక్తి అంగవైకల్యుడేనని, అంగవైకల్యం ఉందని ఎప్పుడు కూడా అధైర్య పడవద్దని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని వికలాంగుల పునరావాస కేంద్రాల్లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న పేపర్ ప్లేట్ల తయారీ యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వికలాంగుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సమాఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, డి ఆర్ డి ఓ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటక రంగానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సూర్యాపేట, విశాలభారతి** పర్యాటక రంగానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పర్యాటక రంగాల అభివృద్ధితో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలోని పర్యటకాభివృద్ధి పై జిల్లా కలెక్టర్ తో చర్చించారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**ఆర్మూర్, విశాల భారతి** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ మండలం పిప్రి గ్రామ శివారులో అధికారులు, నాయకులతో కలిసి గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే మనిషి ఒక మొక్క నాటాలి అని జీవన మనుగడకు చెట్లు ఉండాలి అని అన్నారు. ప్రభుత్వం రోడ్ల వెంబడి కానీ ఊర్లలో కానీ పండ్ల చెట్లు, వేప చెట్లు ఎక్కువగా ఉండేలా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎంపీడీవో, బీజేపీ మండల అధ్యక్షుడు రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ప్రతి మొక్కను పసిపిల్లాడిలా కాపాడాలి

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి, విశాల భారతి::** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను పసిపిల్లాడిలా కాపాడుకోవాలని, లక్షల సంఖ్యలో మొక్కలు నాటడంపై పెట్టిన దృష్టిని వాటిని సంరక్షించే చర్యలపై దృష్టిసారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సూచించారు. గురువారం వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామ శివారులోనే ఫారెస్ట్ స్థలంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెట్లను పెంచడం ద్వారా పుష్కలంగా ప్రాణవాయువు లభించడంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు పండగ రోజులలో ఇండ్ల వద్ద పంట పొలాల్లో వీలున్నప్పుడల్లా మొక్కలు నాటి వాటిని పెంచాలని ఆయన సూచించారు. అధికారులు వారం వారం మొక్కల సంరక్షణపై రివ్యూ సమావేశం నిర్వహించి మొక్కల పెంపకానికి కావలసిన తగు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రకృతిని మనం కాపాడితే అది మనను మన భవిష్యత్తు తరాలను కాపాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## పదవి బాధ్యతలు చేపట్టిన మానాల మోహన్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి గురువారం హైదరాబాద్ లోని సహకార యూనియన్ లిమిటెడ్ కార్యాలయంలో పూజలు నిర్వహించి పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా నుండి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కష్టకాలంలో మానాల మోహన్ రెడ్డి పార్టీ జెండాను భుజాలపై మోస్తూ కార్యకర్తలను కంటికిరెప్పలా చూసుకున్నారని నాయకులు తెలిపారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని అందుకు నిదర్శనం ఇదే అని తెలిపారు. మోహన్ రెడ్డిపై సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. మానాల మోహన్ రెడ్డికి పార్టీ నాయకులు,కార్యకర్తల అంటే చాలా గౌరవం అని,ఆయనను అందరు అభిమానిస్తారని తెలిపారు. vఅనంతరం సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పెద్దలు సుదర్శన్ రెడ్డికి,షబ్బీర్ అలీకి,జీవన్ రెడ్డికి,మహేష్ కుమార్ గౌడ్ కి,పత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, తన మీద నమ్మకంతో తనకు ఇచ్చిన సహకార రంగాన్ని అందరి సహకారంతో అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళతానని సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందాన్,బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి సునీల్ కుమార్, ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జి వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించొద్దు

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించొద్దని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్ అన్నారు. గత ప్రభుత్వ అలసత్వంతో సబ్ రిజిస్టర్ కార్యాలయం పూర్తి కాకపోవడంతో, అద్దె భవంలో కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించి కొందరు కార్యాలయాన్ని తరలించాలని చూస్తున్నారని అలాంటి ప్రయత్నాలు మానుకోవాలని ఆయన సూచించారు. మండలంలోని ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనంలోకి మార్చాలని అంతేగాని తరలించడం సబబు కాదని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న సబ్ రిజిస్టర్ భవనాన్ని మంత్రి చొరవతో పూర్తి చేయాలని వారు కోరారు. కార్యాలయాన్ని తరలించిన యెడల రాస్తారోకోలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు చాగంటి వెంకటేశ్వర్లు, ఎలుకపల్లి శ్రీనివాస్, మిడిదొడ్డి సదానందం, ఆనందం, గోడేటి ప్రభాకర్, కుదురుపాక పోచయ్య, తిరుపతి, రాకేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సొసైటీ ఆధ్వర్యంలో డ్రోన్ సేవలు



**భీమదేవరపల్లి, విశాల భారతి** సేద్యానికి కూలీల కొరత ప్రధాన సమస్యగా మారిన తరుణంలో.. దాన్ని అధిగమించేందుకు అన్నదాతలు డ్రోన్ల వినియోగం వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో మండలంలోని ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీ వారు రైతులకు అందుబాటులో ఉండాలని ఇఫ్కో కిసాన్ ఆధ్వర్యంలో డ్రోన్ సేవలు తక్కువ ఖర్చుతో అందిస్తుంది. గురువారం మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి వరి పొలంలో పురుగుల మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ఎకరం పొలంలో పురుగుల మందు పిచికారికి ఐదు ఆరు గంటల సమయం పట్టేదని, వ్యక్తి కూలి కింద రూ. 700 నుంచి రూ.1000 రూపాయలు చెల్లించాల్సి ఉండేదని, డ్రోన్ సహాయంతో తక్కువ ఖర్చుతో పది నిమిషాల్లోనే పూర్తయిందని హర్షం వ్యక్తం చేశారు. కూలీలతో పిచికారి చేయిస్తే మడులు తొక్కే సే ప్రమాదం ఉంటుందని డ్రోన్ సహాయంతో సమస్య ఉండదని తద్వారా ఆదాయం సమయం తగ్గుతుందని రైతు ఆది రెడ్డి పేర్కొన్నారు. డ్రోన్ సేవలు అందుబాటులో తీసుకొచ్చిన సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## 3.50 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత



**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో బుదవారం పిడిఎస్ బియ్యంను తరలిస్తున్న సమాచారం మేరకు టీవీఎస్ ఎక్సెల మోటార్ సైకిళ్ళ పై R/0 ఎన్టీఆర్ కాలనీకి చెందిన షేక్ మోసిన్, మరొకరు మాలవత్ నాందేవ్ ను పట్టుకుని సివిల్ సప్లై అధికారులకు రిక్వెజేషన్ ఇవ్వడం జరిగింది. అధికారులు గురువారము ఉదయం పంచనామ నిర్వహించి పట్టుబడిన పిడిఎస్ బియ్యంను తూకం వేయగా అవి 3.50 క్వింటాళ్లు ఉండగా సివిల్ సప్లై అధికారులు దరఖాస్తు మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధర్పల్లి బి.విక్రమ్ తెలిపారు.



## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

**భీమదేవరపల్లి విశాల భారతి** ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వంగర పి హెచ్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ జనాభా నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, ఏఎల్ఎన్ స్వామి, స్వరూప, శ్యామల రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లు పట్టిలు లేకుండా రోడ్లపై నడిస్తే కఠిన చర్యలు

- ఎస్సై విక్రమ్




**ధర్పల్లి విశాల భారతి:** వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా రైతులు పంట పొలాల్లో వరి నాటే సీజన్ కావున కేజి విల్ ట్రాక్టర్లకు పట్టిలు వేసుకొని నడపాలని పట్టిలు లేకుండా రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ యజమానులకు ధర్పల్లి ఎస్సై విక్రమ్ సూచించారు. లక్షలు వెచ్చించి వేసిన రోడ్లు పాడవుతాయని ట్రాక్టర్లకు పట్టిలు వేసుకొని నడపాలని ఎస్సై సూచించారు.



## మోహన్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**బాల్కొండ, విశాలభారతి:** రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమితులై పదవి బాధ్యతలు తీసుకున్న మానాల మోహన్ రెడ్డిని నిజామాబాద్ యూత్ వైస్ ప్రెసిడెంట్ వాక మహేష్, నాయకులు బోజ గౌడ్,చరణ్ గౌడ్,సతీష్,భూషణ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కష్టకాలంలో నాయకులకు, కార్యకర్తలకు తోడుగా మానాల మోహన్ రెడ్డి నిలిచారని, అలాంటి నాయకుడికి రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందుకు సిఎం రేవంత్ రెడ్డి వారు కృతజ్ఞతలు తెలిపారు.



# బండి సంజయ్ బర్త్ డే సంబురాలు

**భీమదేవరపల్లి విశాల భారతి** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం హుస్నాబాద్ లో రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పృథ్వీ మాట్లాడుతూ నేటి కాలంలో రక్తదానం మహాదానంగా నిలుస్తుంది అని అన్నారు. రక్తదానం మరొకరి జీవితానికి వెలుగును ప్రసాదిస్తుందన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బర్త్డే సందర్భంగా రక్తదానం చేయడం సంతోషంగా భావిస్తున్నానని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గందు సారయ్య, ట్యూషన్ శ్రీనివాస్, కవిత, వేణు సాయి, సదానందం, బిక్షపతి రాజేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




# మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దు

- కాజిపేట్ ఏసీపీ తిరుమల్

**భీమదేవరపల్లి విశాల భారతి** మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దని ఏసీపీ తిరుమల్ అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ అంశంపై విద్యార్థులకు వరంగల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ముల్కనూర్ లోని రైతు వేదికలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి హాజరైన నార్కోటిక్ డ్రగ్స్ డిఎస్పి సైదులు, ఆచార్య రవి కుమార్, డా.ప్రహసిత్ ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. మనిషి నడవడికను విజ్ఞానం నిర్దేశిస్తుందని హితవు పలికారు. ఒక విద్యార్థి చేసిన తప్పు ఇతర విద్యార్థులపై ప్రభావం చూపుతుందని, చెడుబాట పట్టి తల్లిదండ్రులను మోసం చేయొద్దని సూచించారు. విద్యార్థులకు వీడియో రూపంలో అవగాహన కల్పించారు. ఎక్కడైనా గంజాయి తాగేవారు కనిపించిన, విక్రయించిన సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్ కి,100, నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 8712671111 కి కాల్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఇంచార్జ్ సీఐ రాఘవేంద్ర, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, పోలీస్ సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- స్వయం సహాయక సంఘాలకు రూ.526 కోట్ల రుణాలు మంజూరు
- జిల్లాలో లిట్రాసి క్యాంప్ లు చేపట్టండి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి** జిల్లాలో పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్.డి.ఎం. సి.హెచ్. బాపూజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు అర్హులైన రుణ లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని ఎక్కడకూడా అలసత్యం చేయరాదని సూచించారు. ముఖ్యంగా జిల్లా అంతట లిట్రాసి క్యాంపులు చేపట్టి రైతులకు బ్యాంక్ రుణాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు ఇప్పటివరకు రూ 526 కోట్లకు పైగా వారి ఆర్థిక స్వావలంబన దిశగా రుణాలు అందచేసి జిల్లాను ముందుంచాని తెలిపారు. జిల్లాలో 2500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందని ఆదిశగా రైతులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 202324 లో నాలుగో త్రైమాసికంలో పంట ఋణాలపై రూ.2614.67 లక్ష్యం కాగా రూ.3365.95 కోట్ల రుణాలు అందించామని 128.73 శాతం వృద్ధి సాధించడం జరిగిందని అన్నారు. అలాగే వ్యవసాయ టర్మ్ లోన్స్ లక్ష్యం రూ.1363.93 కోట్ల లక్ష్యం ఉండగా రూ.1713.22 కోట్ల రుణాలు అందించి 125.60 శాతం వృద్ధి సాధించామని పేర్కొన్నారు. మొత్తంగా వ్యవసాయ ఋణాల్లో రు.3978.6 కోట్లు లక్ష్యం కాగా రు.5079.17 కోట్ల రుణాలు ఇప్పటివరకు రైతాంగానికి అందించగా మొత్తంగా 127.66 శాతం వృద్ధి సాధించామని అన్నారు. అదేవిదంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు రు.457.47 కోట్ల లక్ష్యం కాగా రు.985.12 కోట్ల రుణాలు అందచేసామని 215.34 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. బ్యాంకులు రుణాల మంజూరులో పోటీపడి అర్హులైన లబ్ధిదారులకు అందించినందుకు కలెక్టర్ ఈ సందర్భంగా ఎల్.డి.ఎం ను ,బ్యాంక్ అధికారులను అభినందించారు. తదుపరి 202425 సంవత్సరానికి వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని ఎల్.డి.ఎం. బాపూజీ , జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఎల్.డి.ఓ సాయి తేజ, ఎస్ బిఐ ఏ.జి.ఎం. ఉపేందర్ భాస్కర్, నాబార్డ్ జి.ఎం. సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏ.జి.ఎం. విజయ భాస్కర్, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, ఎడిఎ శ్రీధర్ రెడ్డి, జి.ఎం. పరిశ్రమలు సీతారాం నాయక్, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు కుటుంబాలకు బరోసా పోలీసు భద్రత స్కీమ్

- భద్రత స్కీమ్ చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట, విశాలభారతి** పోలీసు సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత పథకం నిలుస్తున్నది అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న ఎ ఎస్ ఐ అంజయ్య అకాలంగా మరణించడం జరిగింది. దీంతో అతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా నగదు చెక్కును అంజయ్య కుటుంబ సభ్యులకు గురువారం జిల్లా ఎస్పీ తన కార్యాలయం నందు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని, భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసట ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నందు ఏవో మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, సంఘం సభ్యులు, ఎ ఎస్ ఐ అంజయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే కృషి

- నీటిపారుదల శాఖకు రూ.565.80 కోట్లు
- విద్యాశాఖకు రూ. 618.98 కోట్లు
- వైద్యశాఖకు రూ. 325.60 కోట్లు
- రోడ్లు భవనాలు, పలు అభివృద్ధి పనులకు రూ.148 కోట్లు



**వనపర్తి, విశాల భారతి::** రాష్ట్రస్థాయిలో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రూపొందించిన రూ.1659.28 కోట్ల ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖకు ఏదుల రిజర్వాయర్ నుంచి బుద్ధారం కుడి, ఎడమ, జాగీర్దర్ కెనాల్లకు లింకు కెనాల నిర్మాణం కోసం రూ. 150 కోట్లు ,మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లోని ప్యాకేజ్ 29 కు సంబంధించిన డి5 డి8 కెనాల్లా విస్తరణ కోసం. రూ.120 కోట్లు, ఖిల్లా గణపురం మండలం ఎర్రగట్టు రిజర్వాయర్ నిర్మాణం కు రూ. 90కోట్లు, పెద్దమందడి మండలంలోని గట్ల ఖానాపూర్ దేవుని చెరువు రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.50 కోట్లు, బుద్ధారం రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ. 40 కోట్లతో పాటు తదితర కెనాల్, చెక్ డాం, చెరువుల పునరుద్ధరణ, పాటు కాలువ ఏర్పాట్లు, మినీ లిఫ్ట్ తదితరాలను నిర్మించేందుకు ఆయన ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు అందజేశారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలో విద్యాశాఖ పరంగా పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.618.98 కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలు ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి అందజేశారు. కళాశాలల భవన నిర్మాణాలు ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలు, ప్రహరీల నిర్మాణాలతో పాటు అనుసంధాన వాణిజ్య సముదాయాల ఏర్పాటుకు సంబంధించి రూ.160 కోట్లు, నియోజకవర్గ పరిధిలోని పలు పాఠశాలల అవస్థాపన సౌకర్యాల ఏర్పాటు కోసం రూ. 55.27 కోట్లు, వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామ శివారులో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కోసం రూ 90కోట్లు, రెసిడెన్షియల్ పాఠశాలల భవన సముదాయాల నిర్మాణాల కోసం, మండల కేంద్రాలలో జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏర్పాటు కోసం రూ. 232 కోట్లు, కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, వసతి గృహాల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కోసం 25.94 కోట్లు, ప్రతిపాదనలతో పాటు మరిన్ని నివేదికలను ముఖ్యమంత్రికి అందజేశారు. నియోజకవర్గంలో వైద్యశాఖ అభివృద్ధి కోసం రూ 325.60 కోట్లు, వనపర్తి జిల్లా కేంద్రంలో గల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఉన్నతీకరణ కోసం రూ. 252 కోట్లు, పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.11.20 కోట్లు, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో పల్లె ధావకానల ఏర్పాటు కోసం రూ.10.40 కోట్లు, ఆయుష్ ఆసుపత్రి, కళాశాలల నిర్మాణం కోసం రూ.20 కోట్లు, ఎమ్మారై స్కానింగ్ సెంటర్ ఏర్పాటు కోసం రూ.12 కోట్లు, మండల స్థాయిలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, కమ్యూనిటీ హెల్త్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు, ఆక్సిజన్ యూనిట్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అందజేశారు. జంతు రోగనిర్ధారణ పరీక్ష కేంద్రంతో పాటు పలు ఉప కేంద్రాల ఏర్పాటు కోసం రూ. 4.22 కోట్లు, నియోజకవర్గ పరిధిలో రోడ్లు భవనాల నిర్మాణాలతో పాటు తదితర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.100.90 కోట్ల ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.



# ఏర్పుల సాయిలు మృతి బాధాకరం

- కంకణాల వెంకట్ రెడ్డి

**చింతపల్లి, విశాల భారతి** చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల సాయిలు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం వింజమూరులో ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటి కార్ ప్రసాద్, దండేటికార్ మోహన్, రమావత్ బిచ్య నాయక్, చందర్ నాయక్, ఆరెకంటి రాధాకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య, ఆరెకంటి కోటి,ఏర్పుల శ్రీను, ఏర్పుల జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలి
- జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** వర్షాకాలం నేపథ్యంలో ప్రజారోగ్యంపై అధిక శ్రద్ధ వహించాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి సూచించారు. అత్యంత ప్రధానంగా ఈ సీజన్‌లో డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలను చేపట్టాలని పారిశుధ్య ఎంటమాలజీ సహా అనుబంధ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.డెంగ్యూ వ్యాధి నివారణపై జోనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని జడ్సీ ఉపేందర్‌రెడ్డి గురువారం తన ఛాంబర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిళ్లలో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు తగు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ప్రభుత్వేతర విద్యాసంస్థలలోనూ విస్తృత ప్రచారం చేపట్టాలని జడ్సీ సూచించారు. వర్షపు , మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, అలాంటి వాటి నివారణకు యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలన్నారు.సెల్లార్‌లు, వర్షపు నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి తక్షణమే ఎంటమాలజీ సిబ్బందికి సమాచారం అందించాలని,దోమల వ్యాప్తి నివారణకు తగు ఫాగింగ్‌తో పాటు సంబంధిత చర్యలను నిర్లక్ష్యం చేయవద్దని జడ్సీ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. బస్తీ దవాఖానలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేటు దవాఖానలను డీసీలు, వైద్యాధికారులు ,ఏఈలు , సందర్శిస్తూ జ్వరం కేసుల నమోదుపై ఆరా తీయాలని ఆదేశించారు.సీజన్ ముగిసే వరకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండి డెంగ్యూ నివారణ చర్యలను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు సైతం డెంగ్యూ వ్యాప్తి చెందే కారణాల పట్ల అప్రమత్తంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీలు రజనీకాంత్‌రెడ్డి, వంశీకృష్ణ, సురేష్,నాయక్,వైద్యాధికారులు,డీపీఓలు, ఎంటమాలజీ విభాగం, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి జోన్‌లో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పర్యటన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి జోన్‌లో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి గురువారం పర్యటించారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో గోపన్‌పల్లిలోని శునకాల షెల్టర్,క్రిమిటోరియం, గోపన్‌పల్లిలోని డా కమ్యూనిటీ హాల్‌తో పాటు పరిసర ప్రాంత రహదారులపై పారిశుధ్య నిర్వహణ తీరును కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి జడ్సీ పరిశీలించారు.వీధి శునకాల స్టెరిలైజేషన్ ప్రక్రియను డీడీ విల్సన్, అబ్దుల్ బాసిత్‌లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆర్‌టీసీ కాలనీలో ఆర్‌వోబీ రోడ్డును డీసీ వంశీకృష్ణ, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్‌లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ రహదారి అభివృద్ధి ప్రణాళిక ఇప్పటికే ఆమోదం పొందినందున పునఃమార్పు సాధ్యా సాధ్యాలపై జీహెచ్‌ఎంసీ సీపీతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్‌వో విస్తరణలో ఆస్థులు ప్రభావితం అయ్యే యజమానులతో కలిసి ఆర్‌వోబీని రీ అలైన్‌మెంట్ చేయాలని కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ జడ్సీ ఉపేందర్‌రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నాం

- ఎమ్మెల్యే అరెకాపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్ కాలనీ, న్యూ సైబర్ వ్యాలీ కాలనీలలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణ నగర్ కాలనీ,న్యూ సైబర్ వ్యాలీ కాలనీల వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని,కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని,కృష్ణ నగర్ కాలనీ,న్యూ సైబర్ వ్యాలీ కాలనీలలో సంయుక్తంగా ఇరువురి కాలనీలకు ఉపయోగపడే విధంగా అందరికి ఆమోదయోగ్యమైన కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకోవడానికి ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ కాలనీ వాసులు నర్సింగరావు, వెంకటేష్ గౌడ్,వెంకట్ రెడ్డి, వీరభద్ర ,సూర్యనారాయణ, అశోక్ పాత్రో, ఫణిరాజు,రాజా చెలమకురి,కృష్ణారావు, మంగేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల లో న్యాయవాదుల నిరసన

**విశాలభారతి,చేవెళ్ల:** చేవెళ్ల మండల కేంద్రంలోని సిద్దిపేట జిల్లా కోర్ట్ న్యాయవాది రవికుమార్ పై పోలీస్ ల దాడిని నిరసిస్తూ ఫెడరేషన్ ఆఫ్ బర్ అసోసియేషన్ ఫర్ ద్ద స్టేట్ ఆఫ్ తెలంగాణ, పిలుపు మేరకు చేవెళ్ల సీనియర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలియజేసారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... దాడి చేసిన పోలీసులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు



# మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా పని చేద్దాం

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి:** మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా పని చేద్దామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్ పూర్ పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఎజెండాలో పొందుపర్చిన అంశాలన్నింటిని కౌన్సిల్ సభ్యులు తీర్మానించి ఆమోదించారు. వివిధ అభివృద్ధి పనులకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి 14 కోట్ల.50 లక్షల రూపాయలను మౌలిక సదుపాయాల నిర్వహణ, రోడ్లు, సానిటేషన్, మెయింటెనెన్స్ అఫ్ వర్క్స్, హరిత హారం తదితర ప్రతిపాదనలతో పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదించడం జరిగింది. కౌన్సిల్ సభ్యులు వారి వార్డులలో ఉన్నటు వంటి విద్యుత్ కు సంబంధించిన సమస్యలు, రోడ్డులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వైకుంఠధామాలకి సంబంధించిన పనులను చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చి చర్చించారు. సభ్యులు తెలిపిన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని చైర్మన్ పాండురంగారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో అమీన్ పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ వెంకట రమణ, ఏఈ ప్రవీణ్, ఆర్ఓ వెంకటరామయ్య, విద్యుత్ శాఖ ఏఈ మణికంట, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 20న గీతం 15వ స్నాతకోత్సవం

■ ముఖ్య అతిథిగా రామ్ గోపాల్

**పటాన్ చెరు,విశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ 15వ పట్టాల ప్రదానోత్సవం (స్నాతకోత్సవం) ఈనెల 20న (శనివారం) శివాజీ ఆడిటోరియంలో మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్నట్టు గీతం హై దరాబాద్ ప్రో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ మహత్తరమైన రోజున వివిధ విభాగాలకు చెందిన దాదాపు 1800 మంది విద్యార్థులు పట్టాలను. అందుకోనున్నట్టు ఆయన తెలిపారు. ఈ అభ్యర్థులు 202324 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సెర్చ్, ఫార్మసీ, హ్యుమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులను గీతం హైదరాబాద్ ప్రాంగణంలో విజయవంతంగా పూర్తిచేసి, డిగ్రీలు పొందేందుకు అర్హత సాధించినట్టు ప్రోవీసీ వివరించారు. గీతం కులపతి డాక్టర్ వీరందర్ సింగ్ చౌహాన్ పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ తో పాటు ముఖ్య అతిథిగా బార్మేస్ బ్యాంక్ ఇండియా పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) రామ్ గోపాల్ పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అత్యాధునికంగా అభివృద్ధి చేసిన సదుపాయాలను రామ్ గోపాల్ ప్రారంభిస్తారని తెలియజేశారు. గీతం 15వ పట్టభద్రుల దినోత్సవానికి సంబంధించిన మరింత సమాచారం కోసం గీతం వెబ్ సైట్ www.onem.edu ను సందర్శించాలని ప్రోవీసీ సూచించారు.





# టీజీఐఐసి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డి

■ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**పటాన్ చెరు,విశాలభారతి:** తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కార్పోరేషన్ (టీజీఐఐసి) చైర్మన్ గా నిర్మల జగ్గారెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు.హైదరాబాద్ బషీర్ బాగ్ లోని కార్యాలయంలో గురువారం జరిగిన బాధ్యత స్వీకారణకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, జగ్గారెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా ఓబీసీ చైర్మన్ మవీన్ గౌడ్, డీసిసి ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని నిర్మల జగ్గారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందించి, పూలమాలలు, శాలువలతో ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిన సంగారెడ్డి జిల్లాకు టిజిఐఐసి చైర్మన్ పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు.టీజిఐఐఏసీ చైర్మన్ గా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డికి అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సదాశివపేట మాజి కౌన్సిలర్ అరుణ్ కుమార్, చింటూ, విజయ్, అరుణ్, సాయి, వర్మ, భువన, ఈశ్వర్, అరుణ్ గౌడ్, పీటర్ జయపాల్, జి. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందజేత

**చిట్యాల, విశాలభారతి:** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భువనగిరి జోన్ 2 ప్రెసిడెంట్ వై.బుచ్చిరెడ్డి సహకారంతో చిట్యాల రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండెబోయిన సైదులు గురువారం భవిత సెంటర్ కు వీల్ చైర్ ను డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా భవిత ఉపాధ్యాయురాలు ఆవుల గీత రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కమ్మాల పల్లి సత్యనారాయణ, ఎడ్ల శ్రీశైలం ,కసిరెడ్డి రాజు, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం సత్తయ్య, ఉపాధ్యాయులు బిక్షపతి, సుధాకర్ రెడ్డి, విజయలక్ష్మి ,సి ఆర్ పి లు ప్రవల్లిక, జాన్, ఎంఆర్సీ సిబ్బంది సరిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్ విద్యతోనే సాధ్యం

■ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి** విద్యార్థుల బంగారు భవిష్యత్ విద్యతోనే సాధ్యమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్ ఇమాంపేట బాలికల వసతి గృహం విద్యార్థులకు పరుపులు, బెడ్ షీట్లలను పంపిణీ చేసారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సంపూర్ణ విద్య ద్వారానే దేశంలోని అత్యున్నత పదవులకు అవకాశాలు లభిస్తాయని, ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. 70 లక్షల రూపాయలతో గదుల నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్ పారం ఏర్పాటు, నీటీ ట్యాంకర్లను, కుళాయిలను ఏర్పాటు చేయించామన్నారు. దాతలు పాఠశాలకు ఏమైనా బహుమానం చేయాలంటే ఫ్యాన్లు,టూబ్ లైట్లు, ఫర్నిచర్ సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమాంపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు శ్రీనివాస్ ,షఫీ ఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, ఫారుక్,ధర్మ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికుల సంక్షేమంకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

■ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని లష్కర్ గూడ గ్రామంలో జిల్లా కలెక్టర్ శశాంక, కల్లు గీత కార్మికులను, గీతా సంఘాల నాయకులను, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ టి.దశరథ్, ఆర్ డిఓ అనంతరెడ్డి, టాడీ ట్యాపర్ కార్పొరేషన్ యండి ఉదయ్ ప్రకాష్ తో కలిసి గీత కార్మకుల వృత్తిలను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లు గీత కుటుంబాలు తమ కులవృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రతి ఏటా గీత కార్మికులు కల్లు తీస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని గుర్తు చేశారు. కల్లు తీసే క్రమంలో గీత కార్మికులు చాలా చోట్ల ప్రమాదపుశాస్తు దుర్మరణం చెందుతుండగా, కొందరూ శాశ్వతంగా వైకల్యం బారిన పడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరణాల భారిన పడకుండా గీత కార్మికులకు అండగా నిలిచేందుకు బిసి వెల్ఫేర్ ఆద్వర్యంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. మరణాల బారిన పడకుండా 'గీత కార్మిక లైఫ్ సేవ్ కిట్' ను అందుబాటులోకి తీసుకురాబోతున్నదని తెలిపారు. ఈ 'గీత కార్మిక లైఫ్ సేవ్ కిట్' రాష్ట్రంలోని లక్షలాది మంది గీతకార్మికులకు అండగా నిలవనుందని కలెక్టర్ తెలిపారు. గీత కార్మికుడు లైఫ్ సేవ్ కిట్ ధరించి సునాయసంగా చెట్టు ఎక్కడం ట్రయల్ రన్ గా ట్రైనర్స్ పర్యవేక్షనలో నిర్వహించడం జరిగింది. ఈ పర్యవేక్షణలో చెట్టు ఎక్కిన గీత కార్మికుడిని లైఫ్ సేవ్ కిట్ ఉపయోగం గూర్చి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యవేక్షణలో ఉజ్వాలా రెడ్డి డిస్టిక్ ప్రోబూషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ సరూర్ నగర్, మండల తహసీల్దార్, , ట్రైనర్ శేకర్ బాబు, స్థానిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన పృథ్వీరాజ్



**రామన్నపేట, విశాలభారతి:** బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న నూతి శ్రీకాంత్ గౌడ్ ని టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్ట్ దాడిని ఖండించిన టీయూడబ్ల్యూ జెహెచ్



**ఆలేరు, విశాలభారతి:** హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును తీవ్రంగా ఖండించారు. టీయూడబ్ల్యూ జెహెచ్ 143 ఆలేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అరె భానుప్రసాద్ గౌడ్ న్యూస్ కవరేజ్ లో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు వ్యవహరించిన తీరును తప్పుపట్టారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులు గుండెల్లో పెట్టుకొని చూస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లాటిలతో జర్నలిస్టులను వేధిస్తున్నారని ఇకనైనా జర్నలిస్టుల న్యూస్ కవరేజ్ లో భాగంగా ఇబ్బందులు పెట్టకుండా పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జర్నలిస్టులు గుండు, మహేందర్.సీస సాయిరాం, కుళ్ళ సిద్దులు, కొంతం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్‌లో పకడ్బందీగా తనిఖీలు చేపట్టండి

**వనపర్తి, విశాల భారతి::** జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముష్కాన్, పోక్సో కేసులపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1 నుండి 31 వరకు జరిగే ఆపరేషన్ మష్కాన్ బృందాల ద్వారా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. హోటళ్ళు, కిరాణా షాపులు, ఇటుక భట్టి, పత్తి చేలల్లో ఎక్కడైనా బడి ఈడు పిల్లలు పని చేస్తూ ఉంటే రెస్క్యూ చేయాలని సూచించారు. పిల్లల చేత ఎక్కడైనా వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు తెలిస్తే కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెస్క్యూ చేసిన పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లలను విద్యా సంస్థలలో చేర్పించాలని సూచించారు. అలాగే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, విద్యా శాఖ నుండి ఏ .డి. నరహరి, హెల్త్ నుండి పరిమళ, ఆర్.డి ఎస్ స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, డీసీపీఓ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రధానోపాధ్యాయులు ఎండి వహీద్‌ని తక్షణమే సస్పెండ్ చేయాలి

■ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు

**కురవి, విశాలభారతి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి బెంచ్ లను, కుర్చీలను విద్యార్థులకు అనుగుణంగా లేకున్నా వేరే ఒక దగ్గరికి పంపిస్తున్నటువంటి కురవి జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి వహిద్ ని తక్షణమే సస్పెండ్ చేయాలి. ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో బెంచ్ లను, కుర్చీలను వేరొక దగ్గరికి పంపిస్తున్నారు. కావున విద్యార్థిని, విద్యార్థులకు కుర్చీల బెంచ్ లతో తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి వస్తున్నది కాబట్టి. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి వస్తువులను తరలించకుండా, పిల్లలు ఆడుకోవడానికి కనీస ఆట వస్తువులు లేకపోవడం, విద్యార్థులకు త్రాగడానికి నీరు లేకపోవడం, మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్న పట్టించుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను కప్పిపుస్తూ జిల్లా అధికారికి డీఈఓ కి వత్తాసు పలుకుతున్న ప్రధానోపాధ్యాయులు ని సస్పెండ్ చేయాలి. లేని యెడల విద్యార్థులతో కలిసి కురవి మండల కేంద్రంలో ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్, నాయకులు సూర్య, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధంగా మద్యం వ్యాపారం

■ లైసెన్స్ గిరిజనులది వ్యాపారం గిరిజనేతర్లది

■ యదేచ్ఛగా మద్యం బెల్ షాపుల నిర్వహణ



**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు వ్యతిరేకంగా మద్యం వ్యాపారం నిర్వహణ కొనసాగుతా ఉందని దీనిపైన ఎక్సైజ్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని మహాజన సమితి ఆదివాసి రాష్ట్రం ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రాజుపేట కాలనీలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మద్యం టెండర్లను గిరిజనుల పేరు మీద పాడుకొని గిరిజ నేతలు మద్యం వ్యాపారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇట్టి విషయంపై ఫిర్యాదు చేసిన ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకుంటామని చెప్పి కూడా ఆ ఊసే మార్చారని ఆమె మండిపడ్డారు. ఇదే అదునగా భావించిన గిరిజనేత్తర వ్యాపారస్తులు అధికారుల అండదండతో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి మద్యం దందా కొనసాగిస్తున్నారని పిచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులను గల్లీ గల్లీ నా గుడి, బడి అనే తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ మద్యం ఏరులై పారిస్తున్నారని ఆమె మండిపడ్డారు. చదువుకున్న యువకులు కూడా మద్యానికి బానిసై మద్యం మత్తులో కొట్లాడుతున్నారని ఆమె తెలిపారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు జరుగుతున్న మారణ హోమాన్ని ఆపాలని ఏజెన్సీలో కొనసాగుతున్న మద్యం మాఫియాని అరికట్టాలని ఆదివాసీల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెదపాటి కామాక్షి కాక కృష్ణ వేణి , కుంజ దేవి, శృతిలయ, వేణి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర సహకార సంఘాల సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు వెలువ

**బాల్కొండ,విశాలభారతి:** రాష్ట్ర సహకార సంఘాల సంస్థ చైర్మన్ గా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఆయనను రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి కలిసి పుష్పగుచ్చాం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మానాల మోహన్ రెడ్డికి భీమ్‌గల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు నాగేంద్ర,ఎస్సీ సెల్ అనంత్ రావు తదితరులు పాల్గొన్నారు.





# నిర్మల జగ్గారెడ్డిని శుభాకాంక్షలు తెలిపిన కాట

**పటాన్ చెరు,విశాలభారతి** తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నిర్మలా జయప్రకాశ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. బషీర్ బాగ్ లోని పరిశ్రమల భవన్ లో నిర్మల జగ్గారెడ్డి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ ఆమెను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీహెచ్. ప్రభాకర్ రెడ్డి, ఎల్. సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్..**

బీహెచ్ఈఎల్ లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి బోనాల ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా తెల్లాపూర్ కుమ్మర మహిళా సంఘం అధ్వర్యంలో జరిగిన అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, అమీన్ పూర్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి ప్రజలు నిర్వహించి, బోనం సమర్పించారు.



## బాలిక ఆత్మహత్యయత్నానికి కారణమైన ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ సి ఓ కార్యాలయం ముందు ధర్నా
- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

**మహబూబాబాద్,విశాలభారతి:** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి గిరిజన బాలిక ఆత్మహత్యయత్నానికి కారణమైన కేసముద్రం గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ స్వప్నను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ సి ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్సిఓ రాజ్యలక్ష్మి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... ఘటన నిన్న సాయంత్రం జరిగిన అక్కడున్న ప్రిన్సిపాల్ గుట్టు చప్పుడు కాకుండా అమ్మాయిని హాస్పిటల్ కి తరలించి, బయటకు తెలవకుండా వ్యవహరించిందని అన్నారు. ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లనే ఆ అమ్మాయి ఆత్మహత్యానికి ప్రయత్నించిందని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో సమస్యల పట్ల చెబుతున్న కనీసం శ్రద్ధ పెట్టకుండా ప్రిన్సిపల్, ఆర్ సి ఓ వ్యవరిస్తున్నారని అన్నారు. గిరిజన జిల్లాలో గిరిజనులకు బాలికకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం విద్యార్థిని కుటుంబానికి ఎక్స్ గ్రే షియా చెల్లించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ ఘటనకు కారణమైన ప్రిన్సిపల్ను సస్పెండ్ చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజనులతో కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సూర్యప్రకాష్, గంధసిరి జ్యోతి, బస్సు భాను, సింహాద్రి ,కుండ్ల రాకేష్, రాజేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

**తొర్రూరు, విశాలభారతి:** రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తొర్రూరు మండల కేంద్రంలో లో బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ గార్కి అందజేశారు. ఈసందర్బంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి రైతులకు అనేక హామీలను ఇచ్చి తీరా గద్దెనెక్కి ఏడు నెలలు కావస్తున్నా ఇంత వరకూ హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారు అని తెలిపారు.ఖరీఫ్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇంత వరకూ "రైతు భరోసా 'క్రింద రైతులకు హామీ ఇచ్చిన మేరకు రూ. 15000 చెల్లించకుండా కమిటీల పేరుతో,ప్రజాభిప్రాయం పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు అని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ అంటూ రైతులతో ఓట్లేయించుకుని డిసెంబర్ 9న రైతు రుణాలు మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి మళ్ళీ మాటమార్చి ఆగస్టు 15 అంటూ దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి కాలం వెళ్ల దీస్తూ రైతాంగాన్ని మరోసారి మోసం చేస్తున్నారు అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా, మండల, వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్, మంగళపల్ళి యాకయ్య, గడల శేఖర్,కాగు నవీన్, గంధం రాజు, పప్పుశెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్, నూకల నవీన్,శ్రీనివాస్ చారి, శీలం శ్రీనాథ్,భాస్కరా చారి ,నాగేష్,తేజస్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు

- ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుక రవాణా
- అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం..
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్




**సూర్యాపేట, విశాలభారతి** ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, షిఫ్టుల వారీగా విధులు కేటాయించి అక్రమ రవాణాలను అడ్డుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు సాండ్ కోఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ఇసుక వాహనాలను చెక్ పోస్ట్ ల వద్ద కూడా పరిశీలించాలని కలెక్టర్ పేరుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాలకు అభివృద్ధి పథకాలకు మాత్రమే ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణా జరగాలని కలెక్టర్ తెలిపారు. జాజిరెడ్డిగూడెం వద్ద గల మూసి సబ్ మేర్జ్ వద్ద ప్రభుత్వ ఇసుక రీచ్ నుండి ఖమ్మంలో జరుగుతున్న మున్నేరు ప్రాజెక్ట్ కు 20,000 మెట్రిక్ టన్నులకు సీనరెజ్ ప్రభుత్వానికి కట్టి ఇసుకను ప్రాజెక్టు నిర్మాణానికి రవాణ చేసారని, అలాగే శివన్నగూడెం ప్రాజెక్టులకు 7,500 మెట్రిక్ టన్ను లకు సినరెజ్ కట్టి ప్రాజెక్టు పనులకు ఇసుక రవాణా జరిగిందని, అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం నుండి ప్రాజెక్ట్ పనులకు ఇసుక రవాణా జరుగుతుందని ఇక్కడి నుండి ఇసుక రవాణా తీసుకుని వెళ్తున్న వాహనాలన్నిటికీ జిపిఎస్ ట్యాగ్ ద్వారా పరిశీలించాలని టీజీఎండిసి అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ వేణుమాధవ్, జాజిరెడ్డిగూడెం తాసిల్దార్ శ్రీనివాసరావు, టీజీఎండిసి ఎల్ఐసి మైపాల్ రెడ్డి,మైనింగ్ అధికారి విజయరామరాజు, ఇరిగేషన్ ఈ ఈ లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, గ్రౌండ్ వాటర్ డి డి సుధాకర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## జాతీయస్థాయి పరీక్షలో ఓయూ బయోమెడికల్ విద్యార్థుల హవా

- 10 మందికి ఉద్యోగాలు పలువురు శుభాకాంక్షలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**డిపార్ట్మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షల్లో ఉస్మానియ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల, బయోమెడికల్ ఇంజనీరింగ్ విభాగం ( బియంఈ ), విద్యార్థులు పదిమంది ఉద్యోగాలు పొందారు. ఇండియన్ పేటెంట్ ఆఫీసులో గ్రూప్ ఎ క్యాడర్ లో పేటెంట్ ఎగ్జామినర్ అండ్ డిజైన్ పరీక్షలు జాతీయస్థాయిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షల్లో 53 పోస్టులు ఉండగా కేవలం ఒకే విభాగం నుండి 10 విద్యార్థులు ఉద్యోగాలు పొందటం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులను ఉస్మానియ విశ్వవిద్యాల రిజిస్ట్రార్ ప్రో.పి. లక్ష్మీనారాయణ ఉన్నత విద్యా మండలి సెక్రటరీ ప్రొ. శ్రీరామ్ వెంకటేష్ ,ఓయూ యూజీసీ డీన్ ప్రో.జి.మల్లేశం , కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి . చంద్రశేఖర్ , విభాగం హెడ్ ప్రొఫెసర్ ఎం మాలిని, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ డి. సుమన్ , విభాగం అధ్యపకులు డా.యం.శ్రీనివాస్, డా.జి.శ్రవణ్య , డా.కె.విద్యాసాగర్ , విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. జాబులు పొందిన వారిలో సాయి ఇషిత , షర్మిల చౌదరి , హర్షిని యుక్త, బి. రక్షిత రెడ్డి , వేదవ్యాస్ , ఎం. సాగర్ కుమార్బ్, సిహెచ్. జయ గాయత్రి , ఎం. రాణి , డి. కేజియా పార్లు, రామేశ్వర్ రాథోడ్ ఈ విద్యార్థులు జాబులు పొందారు. అతి తక్కువగా ఉన్న పోస్టులలో ఎక్కువ భాగం పోస్టులు బయోమెడికల్ విద్యార్థులే అర్హత పొందటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ. తమకు విభాగంలో అందించిన విద్యా ,శిక్షణ లు తమకు ఈ ఉద్యోగం పొందటానికి ఎంతగానో దోహదపడినట్లు పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు పర్చాలి

- మాజీ మంత్రి మోత్కుపల్లి
- నిరుద్యోగుల సమస్యలను వెంటనే తీర్చాలి
- నిరుద్యోగులను ఆగం చేయవద్దు



**ఆలేరు, విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మండిపడ్డారు. గురువారం రోజున ఆలేరు పట్టణంలో మాజీ మంత్రి జన్మదినం పురస్కరించుకొని, స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోత్కుపల్లి మాట్లాడుతూ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడు నెలలు గడిచిన అమలు చేయకుండా కాంగ్రెస్ కాలక్షేపం చేస్తుందని, ప్రతి నెల మహిళలకు రెండు వేలు , ఇస్తామని, గ్యాస్ సిలిండర్ 500 కే ఇస్తామని, రైతులకు ప్రతి ఏటా 15 వేలు పంట పెట్టుబడి సాయం, కూలీలకు 12 వేలు , 18 ఏళ్లు వయసు నిండిన మహిళలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ అమలు లో మాత్రం అతిగతి లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ విషయంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీ స్పందించి, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేష్ గుంటి మధుసూదన్, దడిగే ఇస్తారి, అరె రాములు, జుకంటి ఉప్పలయ్య, భోగ సంతోష్, కందుల శ్రీకాంత్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన డీజీపీ జితేందర్ ను కలిసిన ప్రభుత్వ విప్

**ఆలేరు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ గా జితేందర్ నియామకం కావడంతో గురువారం రోజు డిజిపి కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసారు. శాలువ కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ శాఖ కిలక పాత్ర పోషిస్తుందని బీర్ల ఐలయ్య అన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన డాక్టర్ అంజయ్య స్వామి




**ఆలేరు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా బండ్రు శోభారాణిని గురువారం హైదరాబాదులోని కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు సత్కరించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బండ్రు శోభారాణి అక్కకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ పదవి వరించడం నేను కూడా ఆలేరు వాస్థవ్యుడ ను కావడం చాలా సంతోషదాయకమని తెలిపారు.



## తొర్రూరు పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తా

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** పట్టణాభివృద్ధికి కృషి చేస్తా అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని కూరగాయల మార్కెట్ ముందు ఆయుష్ అమృత్, 2.0 వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి , నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొర్రూర్ పట్టణంలో నీటి సమస్య తీర్చేందుకై ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు యొక్క వ్యయం 27 కోట్ల 42 లక్షలు పట్టణ తోరూర్ పట్టణం యొక్క 40 కిలోమీటర్ల మేర పైప్ లైన్లు తో ఈ ప్రాజెక్టు ప్రారంభం చేయడానికి కోసమై శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జనుగు సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

- కంచర్ల నర్సమ్మ పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి

**నూతనకల్, విశాలభారతి:** ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) సభ్యత్వాలను చిల్పకుంట్ల గ్రామంలో ఆ సంఘ నాయకత్వంలో చేర్పించారు. స్త్రీలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాల అరికట్టాలని, వారి సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ పాల్గొని మాట్లాడుతూ దేశంలో స్త్రీలు అభద్రతా భావానికి గురవుతున్నారని మోడీ ప్రభుత్వ కాలంలో మరింతగా పెరిగిందని అన్నారు. స్త్రీలకు రక్షణ లేకపోగా వారి హక్కులను హరించి వేస్తున్నారని, కనీసం స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి ఈ దేశంలో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి రావాలంటే మహిళల ఓటు బ్యాంకును రాబట్టుకోవడానికి అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. స్త్రీలు సమాజంలో ఆత్మగౌరవంతో బతకాల్సిన పరిస్థితిని నేలకొల్పల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపై ఉందని అన్నారు. అశ్లీల సాహిత్యం, సినిమాలు, సీరియల్స్, సెల్ ఫోన్స్ విచ్చల విడి వాడకం వలన నేటి యువతీ, యువకులు, చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని వివరించారు. నేటి యువత ఈ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు పులుసు సుజాత, కూసు జయసుధ, మున్న మమత,ఉప్పుల రామతారా,మున్న వెంకమ్మ,మున్న సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకై స్థలం కేటాయించాలి

**తొర్రూరు, విశాలభారతి:** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకై తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్థలం కేటాయించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే యశస్వి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి మాట్లాడుతూ ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకై స్థలం కేటాయింపు గురించి మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయింపు జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అర్జీ పెట్టుకోవడం జరిగిందని, గతంలో కూడా తహసిల్దార్ మరియు మున్సిపాలిటీ కార్యాలయంలో కూడా వినతి పత్రాలు అందజేయడం జరిగిందనీ, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలం కేటాయింపు జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, టౌన్ అధ్యక్షులు చింతల మధు, ఉపాధ్యక్షులు ఓరుగంటి ప్రవీణ్, సంఘం సభ్యులు కొండ్రాతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



**తొర్రూరు, విశాలభారతి:** బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వెలికట్ట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బందు మల్లేష్ కుటుంబ సభ్యులను తొర్రూరు మండలంలోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా దేవేందర్ రాజు మాట్లాడుతూ.ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎవరు అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, గ్రామ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్, గ్రామ కార్యదర్శి వడ్లకొండ కుమార్, నాయకులు బందు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వీరమినేని రమేష్, దీకొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన నరిగే నర్సింహా



**శాలిగౌరారం, విశాలభారతి:** రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ సినిమా ఫోటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శాలిగౌరారం మండలం భైరవునిబండ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు నరిగె నర్సింహా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తాను కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నాని, నా సేవకు గుర్తింపునించి పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించాడని నర్సింహా తెలిపారు.



## జగన్నాథరథ యాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, విశాలభారతి:** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడ, సమతా నగర్ లో హీరా పంచమి సందర్భంగా నిర్వహించే జగన్నాథ రథయాత్రలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు వడ్డించి సేవలో కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జగత్ ను ఏలే జగన్నాథుడు ప్రపంచంలో ఉన్న ప్రాణకోటిని దయతలిచి, అనుక్షణం రక్షిస్తూ, సుఖసంతోషాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ నాయకులు రామ్మోహన్, అసెంబ్లీ ఓబిసి మోర్చ కన్వీనర్ సతీష్ గౌడ్ ఫతేనగర్ డివిజన్ నాయకులు యాదగిరి, రమేష్, తులసి రామ్, భాస్కర్, సుకృత్ తదితరులు పాల్గొన్నారు.




## పెరుగుతున్న జనాభాను అరికట్టాలి


**అనంతగిరి, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వలన కలిగే అనర్థాలను వాటిని కుటుంబ నియంత్రణ ద్వారా అధిగమించవచ్చని తెలియజేసినారు.ఈ ర్యాలీలో పిహెచ్ఎన్ కృష్ణవేణి, హెచ్ఈఓ ఉపేందర్, సూపర్వైజర్ ఉమామహేశ్వరి, స్టాఫ్ నర్స్ కొండలమ్మ,ఫార్మసిస్టు వాణి స్థానిక ఏఎన్ఎం శాంతకుమారి, ఆశాలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# చియాన్ విక్రమ్ "తంగలాన్" ట్రైలర్ రిలీజ్

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "తంగలాన్" ట్రైలర్ రిలీజ్ చేశారు. తంగలాన్" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - బ్రిటీష్ పాలనా కాలంలో కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో బంగారం కోసం వేట మొదలుపెడతారు బ్రిటీష్ అధికారులు. స్థానిక తెగల వారిని బంగారం వెలికి తీసేందుకు పనిలో పెట్టుకుంటారు. ఒక తెగ నాయకుడిగా విక్రమ్ ను చూపించారు. ఈ బంగారం వేటలో రెండు తెగల మధ్య పోరు మొదలవుతుంది. తన వారిని కాపాడుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనకడుగు వేయని నాయకుడిగా విక్రమ్ చూపించిన భావోద్వేగాలు ఆకట్టుకుంటున్నాయి. విక్రమ్ ఈ పాత్ర కోసం మారిపోయిన తీరు కూడా ఆశ్చర్యపరుస్తోంది. ట్రైలర్ లో విల్లు, బరిసెలు, ఈటెలతో చేసిన యాక్షన్ సీక్వెన్సులు హైలైట్ గా నిలుస్తున్నాయి. విక్రమ్ బ్లాక్ పాంథర్ తో చేసిన ఫైట్స్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చరిత్రలోని వాస్తవ ఘట్టాలను దర్శకుడు పా రంజిత్ తన సినిమాటిక్ యూనివర్స్ లో ఆసక్తికరంగా తెరకెక్కించినట్లు "తంగలాన్" ట్రైలర్ తో తెలుస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు త్వరలోనే "తంగలాన్" సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

# రాయన్ కు 'A' సెన్సార్ సర్టిఫికేట్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్ గా తన 50 మైల్ స్టోన్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతర లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. తాజాగా రాయన్ చిత్రం సెన్సార్ పూర్తిచేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి A సర్టిఫికేట్ ఇచ్చింది. హై యాక్షన్ ఎక్కువగా ఉండే సినిమా రన్‌టైమ్ 2:25 గంటలుగా లాక్ చేశారు. దాదాపు రెండు వారాల్లో సినిమా విడుదల కానున్నందున మేకర్స్ ప్రమోషన్‌స్‌లో దూకుడు పెంచనున్నారు. అపర్ణ బాలమురుగన్, ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ AR రెహమాన్ సంగీతం అందించారు. మొదటి రెండు పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. ఓం ప్రకాష్ డీవోపీగా పని చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్ కాగా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. జూలై 26న రాయన్ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేయనుంది.





# మన దేశంలోనే కల్చరల్ డిఎన్ఏ మీద తెరకెక్కుతున్న తొలి సినిమా “ఇండియా ఫైల్స్”

బొమ్మకు క్రియేషన్స్ బ్యానర్ పై బొమ్మకు హిమమాల సమర్పణలో డాక్టర్ బొమ్మకు మురళి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా “ఇండియా ఫైల్స్”. మన దేశంలోనే కల్చరల్ డి ఎన్ ఏ మీద తెరకెక్కుతున్న తొలి సినిమా ఇదే. ప్రముఖ రాజకీయ నాయకుడు అద్దంకి దయాకర్ ముఖ్యపాత్రలో నటిస్తుండగా, ఇంద్రజ, సుమన్, శుభలేక సుధాకర్, సితార, మక్రంద్ దేశ్ పాండే, రవి ప్రకాష్, హిమజ, జీవన్ కుమార్, సహస్ర వంటి తదితరులు నటిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత యం యం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. కాగా ఈ సినిమా ఆడియో వేడుకను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణరాష్ట్ర సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్ ని అభినందించి, తన బెస్ట్ విషెస్ తెలియజేసారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ తాను సినిమాటోగ్రఫీ మినిస్టర్ అయినదగ్గర నుండి కొంతమంది హీరోలు, దర్శకులు సినిమా ఫంక్షన్ లకి పిలిచినప్పటికీ సమయం లేకపోవడం వలన అటెండ్ కాలేకపోయాను అని అన్నారు. కానీ మా అద్దంకి దయాకర్ వచ్చి 10 వ తేదీ నువ్వు ప్రసాద్ ల్యాబ్ కి రావాలి అని చెప్పగానే ఒకే అని చెప్పా.. కీరవాణి సార్ గారు కూడా వస్తున్నారు అని చెప్పగానే ఇంకా సంతోషించాం అని అన్నారు. మరి ముఖ్యంగా మాట్లాడుతూ ఈ సినిమాలో హీరోగా నటించిన అద్దంకి దయాకర్ గురించి చెబుతూ ఆయన నటన నటన చూడలేదు కానీ, ఆయనకు ప్రతి సబ్జెక్ట్ అండ్ ప్రతి సమస్య పట్ల ఆయనకు ఉన్న అవగాహనా గురించి తెలిపారు. దయాకర్ ఎప్పటికైనా పెద్ద నాయకుడు కావాలని ఆకాంక్షించారు. కీరవాణి గారు అంటే నాకు చాలా ఇష్టం అని, తాను మన సినిమా స్థాయిని ఇంకా ఇంకా ముందుకి తీసుకెళ్లాలి అని కొనియాడారు. కీరవాణి గారిని ఆస్కార్ అవార్డు గెలిచిన తరువాత కలవడం, మా రాష్టం తరుపున ఆయనను సన్మానించడం చాలా సంతోషంగా గర్వంగా వుంది అని అన్నారు. ఇండియా ఫైల్స్ లాంటి గొప్ప సినిమా రిలీజ్ కి ఎటువంటి సహాయం కావాలి అని అడిగిన నేను ముందు ఉండి సహాయం చేస్తా అని హామీ ఇచ్చారు.ఈ సినిమా దర్శకుడు బొమ్మకు మురళి ఆశయాలు మన సమాజ అభివృద్ధికి చాలా అవసరం అని, ఇటువంటి సినిమాను ఆధరించి, భుజాల మీద మోసి పెద్ద హిట్టు చేయాల్సిన బాధ్యత ప్రజలందరి మీద ఉందని అన్నారు.

# కలర్ ఫుల్ కపూర్ అందం

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ వస్తోంది. కెరీర్ ఆరంభించి చాలా కాలం అయినా ఇప్పటి వరకు కమర్షియల్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ను దక్కించుకోలేక పోయింది. అయినా కూడా అందాల ఆరబోత పోటోల వల్ల రెగ్యులర్‌గా ఆఫర్లు సొంతం చేసుకుంటూనే ఉంది. లీవుడ్ లో ఇప్పటి వరకు హిట్ కొట్టలేక పోయిన జాన్వీ కపూర్ ప్రస్తుతం టాలీవుడ్ లో రెండు భారీ చిత్రాల్లో నటిస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోలు అయిన ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ ల సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తున్న కారణంగా ఒక్కసారిగా ఈమె కెరీర్ గ్రాఫ్ ఆకాశాన్ని తాకబోతుందనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. దేవర సినిమాలో ఎన్టీఆర్ తో రొమాన్స్ చేస్తున్న జాన్వీ కపూర్, బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో చరణ్ తో కలిసి రొమాన్స్ కి జాన్వీ కపూర్ రెడీ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఎన్నో సార్లు తన ఫోటో షూట్స్ తో చెప్పకనే చెప్పింది. తాజాగా జాన్వీ కపూర్ మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది. ఈసారి విభిన్నమైన ఔట్ ఫిట్ లో కలర్ ఫుల్ అందాలతో కన్నుల విందు చేసింది. సాధారణంగా ఇలాంటి ఔట్ ఫిట్ లో జాన్వీ చాలా అరుదుగా కనిపిస్తూ ఉంటుంది. మల్టీ కలర్ ఔట్ ఫిట్ లో జాన్వీ కపూర్ మెరుస్తోంది అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలకు తెగ కామెంట్స్ చేస్తూ, లవ్ ఈమోజీ లను షేర్ చేస్తున్నారు. కొన్ని గంటల్లోనే లక్షల లైక్స్ మరియు షేర్స్ ను దక్కించుకున్న కలర్ ఫుల్ కపూర్ అందంను మీరు ఒక లుక్కేయండి.

# 'డార్లింగ్' అందరికీ నచ్చే హిలేరియస్ ఎంటర్ టైనర్

**డైరెక్టర్ అశ్విన్ రామ్**



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ అశ్విన్ రామ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. ప్రభాస్ గారి డార్లింగ్ కల్ట్ హిట్ మూవీ. ప్రభాస్ గారిని అందరూ డార్లింగ్ అంటారని మా యూనిట్ అందరికీ తెలుసు. అయితే ఈ కథకు డార్లింగ్ అనే టైటిల్ యాప్ట్. వైఫ్ అండ్ హస్బెండ్ ప్రేమగా పిలుచుకునే పదం డార్లింగ్. మా సినిమాకి ఇది పర్ఫెక్ట్ టైటిల్. ఇప్పటివరకూ ప్రభాస్ గారి ఫ్యాన్స్ నుంచి కూడా చాలా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా చూసిన తర్వాత ఇది పర్ఫెక్ట్ టైటిల్ అని ప్రేక్షకులే చెబుతారు. నాకు సందేశాలు ఇవ్వడం ఇష్టం వుండదు. సినిమా చూసినప్పుడు ఎంటర్ టైన్నింగ్ గా వుండాలనేది చూస్తాను. ఎంటర్ టైన్నింగ్ వుంటూనే ఒక సోషల్ రెస్పాన్స్ బిలిటీతో కూడిన సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. డార్లింగ్ కూడా అలా చేసిన సినిమానే. దులో స్ప్లిట్ పర్శనాలిటీ డిస్ఆర్డర్ తో డీల్ చేశాం. అది సెన్సిటివ్ డిస్ఆర్డర్. ఆ కారణంగానే యూ/ఏ ఇచ్చారు. ఒక్క కట్ కూడా చెప్పలేదు. చాలా క్లీన్ ఫిల్మ్ ఇది. పెద్దల సమక్షంలో పిల్లలు చూడొచ్చు. సెన్సార్ బోర్డ్ వారితో పాటు ఇప్పటివరకూ సినిమా చూసిన అందరికీ డార్లింగ్ చాలా నచ్చింది. వైఫ్ అండ్ హస్బెండ్ అంటే సిమిలర్ టు లవ్ స్టొరీ. మ్యారేజ్ ని హ్యాండిల్ చేయడంలో డిఫరెంట్ పర్స్పెక్టివ్ చూపించే కథ ఇది. డెఫినెట్ గా అందరినీ ఎంటర్టైన్ చేస్తుంది. రాజారాణి కి అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేశాను. రొమాంటిక్ కామెడీకి రాజరాణి పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్. ఆ సినిమా నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. డార్లింగ్ లో వైఫ్ అండ్ హస్బెండ్ కి సంబధించిన డిఫరెంట్ పర్స్పెక్టివ్ ని ప్రెజెంట్ చేస్తున్నాం.

# వరుణ్ సందేశ్ 'విరాజి' ఫస్ట్ లుక్, టీజర్




మహా మూవీస్ మరియు ఎమ్ 3 మీడియా బ్యానర్ పై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం "విరాజి". ఈ చిత్రం యొక్క ఫస్ట్ లుక్ మరియు టీజర్ ను బ్లాక్ బస్టర్ బేబీ చిత్ర దర్శకుడు సాయి రాజేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయి రాజేష్ గారు మాట్లాడుతూ "ఇప్పుడే విరాజి టీజర్ చూసాను, చాలా బాగుంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. వరుణ్ సందేశ్ లుక్ అదిరిపోయింది. క్యారెక్టర్ కోసం అంత అంకిత భావంతో పని చేస్తున్న వరుణ్ సందేశ్ కి కంగ్రాట్స్. ప్రమోషన్ లో కూడా తన క్యారెక్టర్ గెట్ అప్ లో పర్మనెంట్ హెయిర్ కలర్ లో ఉండటం చాలా అరుదు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలి. అలాగే దర్శకుడు ఆద్యంత్ హర్ష మా నెల్లూరు వాడు కావడం చాలా సంతోషం. మైత్రి మూవీ మేకర్స్ వాళ్ళు ఈ చిత్రాన్ని విడుదల చేయడం చాలా సంతోషం. ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల అవుతుంది, నిర్మాత మహేంద్ర గారికి ఈ చిత్రం మంచి విజయం సాధించాలి" అని తెలిపారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ "ఈరోజు మా విరాజి చిత్రం ఫస్ట్ లుక్ మరియు టీజర్ ను బేబీ దర్శకుడు సాయి రాజేష్ విడుదల చేయడం చాలా సంతోషం. ఈ చిత్రం నాకు చాలా స్పెషల్. సినిమా చాలా బాగా వచ్చింది, ఆగస్టు 2న విడుదల అవుతుంది. నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ "విరాజి అనే మంచి చిత్రాన్ని నిర్మించాము, ఈరోజు ఫస్ట్ లుక్ టీజర్ ని సాయి రాజేష్ గారు విడుదల చేయడం చాలా సంతోషం. ఆగస్టు 2న విడుదల అవుతుంది, అందరికి నచ్చుతుంది" అని తెలిపారు.

# "క" మ్యూజిక్ సొంతం చేసుకున్న ఆడియో లేబుల్ 'సారెగమ'




యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". రీసెంట్ గా అనౌన్స్ చేసిన ఈ సినిమా టైటిల్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాను శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో రూపొందిస్తున్నారు. "క" సినిమా ఆడియో హక్కులను ప్రముఖ ఆడియో లేబుల్ 'సారెగమ' సొంతం చేసుకుంది. సామ్ సీఎస్ సంగీతాన్ని అందిస్తున్న "క" సినిమా ఆడియో మ్యూజిక్ ఫీస్ట్ లా ఉండబోతోంది. "క" సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో "క" సినిమాను తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. కిరణ్ అబ్బవరం కొంత విరామం తర్వాత చేస్తున్న "క" సినిమా అనౌన్స్ మెంట్ నుంచే పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.